# రామ అద్వయతారకోపనిషత్తు

– బ్రహ్మశ్రీ మంగిపూడి వేంకట శాస్త్రి

**ఉపోద్ఘాతము :**

అటుపిమ్మట అద్వయతారకోపనిషత్తును వ్యాఖ్యానించుకొనుచున్నాము. శమము, దమము మొదలైన ఉత్తమ గుణములు కలవాడై, నేను చిత్స్వరూపుడిని అని ఎల్లప్పుడూ భావనచేయుచున్నవాడై, చక్కగా తెరిచిన కన్నులు కలవాడై, కొద్దిగా కన్నులుమూసి భ్రూమధ్య ఉన్న ప్రదేశంలో సత్–చిత్ ఆనందరూపుడైన తేజోరూపుడైన ఆ పరమాత్మను వీక్షిస్తూ ఉన్నవాడై ఆ తేజోరూపుడైన పరమాత్మ నేనే అనే ధ్యానముచేత ఆ సచ్చిదానందరూపుడే అగును. గర్భవాసము పుట్టుక ముసలితనము మరణము. మొదలైన భయములనుండి దాటించునది కనుకయే దీనికి **"తారకవిద్య"** అని పేరు.

జీవుడు వేరు, ఈశ్వరుడు వేరు అనే ఏ మిథ్యాజ్ఞానం ఉన్నదో ఆ మిథ్యాజ్ఞానం మొత్తంపోగా ఏదైతేమిగులుతున్నదో అదే రెండవదిలేనిదైన బ్రహ్మ. దానికి ఉపాయము చెప్పుతున్నాడు. శరీరమధ్యలో బ్రహ్మనాడి ఐన సుషుమ్న నాడి సూర్యతేజస్సు చంద్రకాంతితో మూలాధారము నుండి బ్రహ్మరంధ్రము వరకు ఉన్నది. దానిమధ్యలో కోటిమెరుపులకాంతితో చాలా సూక్ష్మముగా కుండలినీశక్తి ఉన్నది. దానిని మనస్సులో ధ్యానిస్తూ ఉన్నవాడై మనిషి సర్వపాపములను పోగొట్టుకున్నవాడై ముక్తిని పొందుచున్నాడు. నుదుటియందు నిరంతరముగా ప్రకాశించే, కుండలినీ మహాతేజస్సును మనస్సుతో స్ఫురణయొక్కశక్తితో దర్శిస్తూ ఉంటే కూడా అట్టితారక యోగవిస్ఫురణచే జీవుడు సిద్ధుడు కాగలడు. రెండుచూపుడువేళ్ళతో రెండుచెవులను మూసి ఉన్నప్పుడు **"ఫూ"** అనే శబ్దము లోపలి నుండి వినబడుతుంది మనస్సు ఆ ఫూ అనే శబ్దము వినుచూ ఉన్నప్పుడు ఏర్పడే ఏకాగ్రతచే కనులమధ్య ప్రదేశమునగల

నీలజ్యోతి యొక్క దర్శనము చేస్తూ ఉన్నవాడై బ్రహ్మానందసుఖమును పొందుతాడు ఈ విధంగా అంతర్లక్షణము చెప్పబడినది. ఇప్పుడు బహిర్లక్షలక్షణము చెప్పబోవుచున్నాడు. నాసికాగ్రముయందు వరసగా 4 అంగుళాలు, 6 అంగుళాలు, 8 అంగుళాలు, 10 అంగుళాలు, 12 అంగుళాలు చిట్టచివరగాగల స్థానములో నీలకాంతి, నల్లటికాంతి, ఎఱ్రటికాంతి, పసుపుకాంతి, తెలుపుకాంతులతో కూడిన ఆకాశమున మనస్సుయందు ధ్యానించువాడు యోగి అగుతున్నాడు. మెరుస్తున్నటువంటి బంగారుకిరణముల ఛాయలో కంటికొనల చివరిప్రదేశమునుకాని, భూమియందుకానీ చూస్తున్నాడో అంతటా అట్టి దర్శనము చేస్తున్నాడో అట్టివాడు యోగీ అని అనబడతాడు. అట్టి బంగారుకిరణములతేజస్సును శిరస్సుకుపైన 12 అంగుళములవరకు ఉన్నది అని భావిస్తూ ధ్యానిస్తూ ఉండే యోగి మృత్యుంజయుడు అవుతాడు. ఇప్పుడు మధ్యలక్ష్యలక్షణము గురించి చెప్పబోవుచున్నాడు.

అనేక రంగులతో కూడినదై అఖండసూర్యమండలమువలే అగ్నిజ్వాలా పుంజములవలెను, కొన్నిసార్లు అవి ఏవీ కూడలేనట్టుగా నిర్మలాకాశమువలే మధ్యలక్ష్యలక్షణముగల యోగి తన అభ్యాసమునందు దర్శనస్వరూపంగా దర్శించుచూ దానిని ఉపాసన చేయుచున్నాడు. అటువంటి అభ్యాసము వలన తాను చూస్తున్న సూర్యమండలము అగ్నిజ్వాలా సమూహము. నిర్మలాకాశము అన్నీ తానే అగుచున్నాడు. గుణములులేని ఆకాశమువలే స్వచ్ఛముగా అగుచున్నాడు. ప్రకాశించుచున్నటువంటి మెరయుచున్నటువంటి గుడ్డిచీకటిగల ఆకాశమువలే అగుచున్నాడు. చీకటిలో మెరుపు స్పష్టముగా గోచరిస్తుంది కదా. అట్లు ప్రకాశిస్తున్నాడు అని భావము. అట్టి భావన యొక్క అభ్యాసముచేత సర్వోత్కృష్టమైన తత్వాకాశస్వరూపుడు అగుచున్నాడు. ఈవిధంగా బాహ్యమునందు అంతరమునందు ఏర్పడినదైయున్న వ్యోమపంచకముతానై ప్రకాశించుటము. తనయొక్క... విశ్వాంతరాళ విశ్వాంతర్గత విశ్వబాహ్య ఆకాశత్వము యొక్క అవధారణయే తారకయోగము యొక్క లక్ష్యము. అట్టి తారకలక్షమును

దర్శించునట్టి యోగి దృక్ ఆకాశస్వరూపుడుగా అగుచున్నాడు. అందుచేత తారక యోగము అనునది అమనస్కత్వయోగముఅనే ఉత్తమఫలమును ప్రసాదించుచున్నది. అందుచేత తారకయోగము రెండుభాగములు అగుతున్నది. పూర్వార్ధము తారకము అని, ఉత్తరార్ధము అమనస్కము అని అట్టి తారకముచేత సూర్యమండల, చంద్రమండల దర్శనం కలుగుతున్నది. బ్రహ్మాండమువలే, పిండాండమువలే శిరస్సునందలి నుదురుయొక్క ప్రదేశమునందు సూర్యమండలము, చంద్రమండలము ఉన్నది. అని నిశ్చయించుకుని మనస్సుతో అవి రెండుకలిసి నుదుటిమధ్యభాగములో ఉన్నవి అని ధ్యానించాలి. మూర్తితారకము, అమూర్తితారకము అని మళ్ళీ రెండువిధములు. కంటితోచూస్తూ మనస్సుతోనుకూడా కంటికి అనుసంధానం చేస్తూ ఉన్నది మూర్తితారక మనియు, దాని వ్యతిరేకమైనది అమూర్తితారకమనియూ చెప్పబడినది. తారకయోగ స్వరూపము ఎట్టిది అనేది వివరిస్తున్నారు. భ్రూమధ్యదృష్టిని నిలుపుట. దానివలన ఊర్ధ్వభాగమున తేజస్సును పుట్టిస్తుంది. అది తారకయోగము అవుతుంది. ఆ తేజస్సుతో మనస్సును కూడా కలిపి ప్రయత్నపూర్వకంగా ఏకాగ్రచిత్తుడై కనురెప్పలను పైకి ఎత్తవలెను. ఇది అంతా పూర్వతారకయోగము అని ధ్యానించవలెను. దానివలన అణిమాదిసిద్ధులు కలుగును. కనులు తెరవటము, మరియు మూయుటముకూడా చేయకుండా ఎట్టిచేష్టాలేనిస్థితిని పొందడం వలన నిశ్చలముగా ఉండడమును శాంభవీముద్ర అని అంటారు. అట్టి యోగి నివసించు నేల పరమ పవిత్రమవుతున్నది. అతడు ముక్తుడు రెండవదిలేని కైవల్యమును పొందినవాడుగా అతనిని తెలుసుకొనవలెను. ఈ స్థితి అంతా కూడా గురుకటాక్షముచేత మాత్రమే సిద్ధిస్తుంది. గు అంటే అజ్ఞానము, రు అంటే పోగొట్టుట. అజ్ఞానము పోగొట్టువాడే గురువుగారు. ఇంకా అనేక విధములుగా గురుస్తోత్రమును చేస్తూ ఈ ఉపనిషత్తు సమాప్తము అవుతున్నది.

స్వస్తి

# రామ అద్వయతారకోపనిషత్

శ్లో. ద్వైతాసంభవవిజ్ఞానసంసిద్ధాద్వయతారకమ్ ।
తారకబ్రహ్మేతి గీతం వందే శ్రీరామవైభవమ్ ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ రామ అద్వయతారకోపనిషత్ ప్రారంభః**

### వ్యాఖ్యేయో విషయః తదధికారీ చ

అథాతోఽద్వయతారకోపనిషదం వ్యాఖ్యాస్యామః ।
యతయే జితేంద్రియాయ శమాదిషడ్గుణపూర్ణాయ ॥ ॥ 1 ॥

### యోగోపాయ తత్ఫలం

చిత్స్వరూపోఽహమితి సదా భవయన్
సమ్యఙ్నిమీలితాక్షః కించిదున్మీలితాక్షో వాఽన్తర్దృష్ట్యా ।
భ్రూదహరాదుపరి సచ్చిదానందతేజఃకూటరూపం పరం
బ్రహ్మావలోకయన్ తద్రూపో భవతి ॥ ॥ 2 ॥

### అద్వయతారకపదార్థౌ

గర్భజన్మజరామరణసంసార
మహత్భయాత్సంతారయతి తస్మాత్తారకమితి ।
జీవేశ్వరౌ మాయికౌ విజ్ఞాయ సర్వవిశేషం
నేతి నేతీతి విహాయ యదవశిష్యతే తతద్వయం బ్రహ్మ ॥ ॥ 3 ॥

## లక్ష్యత్రయానుసంధానవిధిః

తత్సిద్ధ్యై లక్ష్యత్రయానుసంధానం కర్తవ్యః ॥ ॥ 4 ॥

## అంతర్లక్ష్యలక్షణం

దేహమధ్యే బ్రహ్మనాడీ సుషుమ్నా సూర్యరూపిణీ పూర్ణచంద్రాభావర్తతే. సా తు మూలాధారాదారభ్య బ్రహ్మరంధ్రగామినీ భవతి. తన్మధ్యే తటిత్కోటిసమానకాంత్యా మృణాలసూత్రవత్ సుక్ష్మాంగీ కుండలినీతి ప్రసిద్ధాఽస్తి. తాం దృష్ట్వా మనసైవ నరః సర్వపాపవినాశద్వారా ముక్తో భవతి. ఫాలోర్ధ్వగలలాటవిశేషమండలే నిరంతరం తేజస్తారకయోగవిస్ఫురణేన పశ్యతి చేత్ సిద్ధో భవతి. తర్జన్యగ్రోన్మీలితకర్ణరంధ్రద్వయే తత్ర పూత్కారశబ్దో జాయతే. తత్ర స్థితే మనసి చక్షుర్మధ్యగతనీలజ్యోతిస్స్థలం విలోక్య అంతర్దృష్ట్యా నిరతిశయసుఖం ప్రాప్నోతి. ఏవం హృదయే పశ్యతి. ఏవమంతర్లక్ష్య లక్షణం ముముక్షుభిరుపాస్యం ॥ ॥ 5 ॥

## అథ బహిర్లక్ష్యలక్షణం

నాసికాగ్రే చతుర్భిః షడ్భిరష్టభిః దశభిః ద్వాదశభిః క్రమాత్ అంగులాలంతే నీలద్యుతిశ్యామత్వ సదృగ్రక్తభంగీస్ఫురత్పీతవర్ణద్వయోపేతం వ్యోమ యది పశ్యతి స తు యోగీ భవతి. చలదృష్ట్యా వ్యోమభాగవీక్షితుః పురుషస్య దృష్ట్యగ్రే జ్యోతిర్మయూఖా వర్తంతే. తద్దర్శనేన యోగీ భవతి. తప్తకాంచనసంకాశజ్యోతిర్మయూఖా అపాంగాంతే భూమౌ వా పశ్యతి తద్దృష్టిః స్థిరా భవతి. శీర్షోపరి ద్వాదశాంగులసమీక్షితుః అమృతత్వం భవతి. యత్ర కుత్ర స్థితస్య శిరసి వ్యోమజ్యోతిర్దృష్టం చేత్ స తు యోగీ భవతి ॥ ॥ 6 ॥

## అథ మధ్యలక్ష్యలక్షణం

ప్రాతశ్చిత్రాది వర్ణాఖండసూర్యచక్రవత్ వహ్నిజ్వాలావలీవత్ తద్విహీనాంతరిక్షవత్ పశ్యతి. తదాకారాకారితయా అవతిష్ఠతి. తద్భూయోదర్శనేన గుణరహితాకాశం భవతి. విస్ఫురత్తారకాకారదీప్యమానగాఢతమోపమం పరమాకాశం భవతి. కాలానలసమద్యోత

మానం మహాకాశం భవతి. సర్వోత్కృష్టపరమద్యుతిప్రద్యోతమానం తత్త్వాకాశం భవతి. కోటిసూర్యప్రకాశ వైభవసంకాశం సూర్యాకాశం భవతి. ఏవం బాహ్యాభ్యంతరస్థ వ్యోమపంచకం తారకలక్ష్యం. తద్దర్శీ విముక్తఫలస్తాదృగ్వ్యోమసమానో భవతి. తస్మాత్తారక ఏవ లక్ష్యమమనస్కఫలప్రదం భవతి ॥ ॥ 7 ॥

## ద్వివిధం తారకం

తస్మత్తారక ఏవ లక్ష్యమమనస్క ఫలప్రదం భవతి. తత్తారకం ద్వివిధం పూర్వార్ధం తారకముత్తరార్ధమమనస్కం చేతి. తదేష శ్లోకో భవతి. తద్యోగం చ ద్విధా విద్ధి పూర్వోత్తరవిధానతః. పూర్వం తు తారకం విద్యాత్ అమనస్కం తదుత్తరమితి ॥ ॥ 8 ॥

## తారకయోగసిద్ధిః, తారకయోగస్య సోమసూర్యైక్యదర్శనైకఫలకత్వం

అక్ష్యంతస్తారయోః చంద్రసూర్యప్రతిఫలనం భవతి . తారకాభ్యాం సూర్యచంద్ర మండలదర్శనం బ్రహ్మాండమివ పిండాండశిరోమధ్యస్థాకాశే రవీందుమండల ద్వితయమస్తీతి నిశ్చిత్య తారకాభ్యాం తద్దర్శనమ్. అత్రాప్యుభయైక్యదృష్ట్యా మనోయుక్తం ధ్యాయేత్ తద్యోగాభావే ఇంద్రియ ప్రవృత్తేరనవకాశాత్. తస్మాతంతర్దృష్ట్యా తారక ఏవానుసంధేయః ॥ ॥ 9 ॥

## మూర్తామూర్తభేదేన ద్వివిధమనుసంధేయం

తత్తారకం ద్వివిధం మూర్తితారకం అమూర్తితారకం చేతి. యతింద్రియాంతం తత్ మూర్తిమత్। యత్ భ్రూయుగాతీతం తత్ అమూర్తిమత్. సర్వత్ర అంతఃపదార్థవివేచనే మనోయుక్తాభ్యాస ఇష్యతే. తారకాభ్యాం తదూర్ధ్వస్థసత్త్వదర్శనాత్ మనోయుక్తేన అంతరీక్షణేన సచ్చిదానందస్వరూపం బ్రహ్మైవ. తస్మాత్ శుక్లతేజోమయం బ్రహ్మేతి సిద్ధం. తద్బ్రహ్మ మనఃసహకారిచక్షుషా అంతర్దృష్ట్యా వేద్యం భవతి. ఏవమమూర్తితారకమపి. మనోయుక్తేన చక్షుషైవ దహరాదికం వేద్యం భవతి.

రూపగ్రహణప్రయోజనస్య మనశ్చక్షురధీనత్వాత్ బాహ్యవదాంతరేఽపి ఆత్మమనశ్చక్షుః సంయోగేనైవ రూపగ్రహణ కాయాదయాత్. తస్మాన్మనోయుక్తాంతర్దృష్టిస్తారకప్రకాశా భవతి ॥ ॥ 10 ॥

## తారకయోగస్వరూపం

భ్రూయుగమధ్యబిలే దృష్టిం తద్ద్వారా ఊర్ధ్వస్థితతేజావిర్భూతం తారకయోగో భవతి. తేన సహ మనోయుక్తం తారకం సుసంయోజ్య ప్రయత్నేన భ్రూయుగ్మం సావధానతయా కించిదూర్ధ్వముక్షేపయేత్. ఇతి పూర్వభాగీ తారకయోగః। ఉత్తరం తు అమూర్తిమదమనస్కమిత్యుచ్యతే. తాలుమూలోర్ధ్వభాగే మహాన్ జ్యోతిర్మయూఖో వర్తతే. తత్యోగిభిర్ధ్యేయం. తస్మాతణిమాదిసిద్ధిర్భవతి ॥ ॥ 11 ॥

## శాంభవీముద్రా

అంతర్బాహ్యలక్ష్యే దృష్టౌ నిమేషోన్మేషవర్జితాయాం సత్యం శాంభవీముద్రా భవతి. తన్ముద్రారూఢ జ్ఞాని నివాసాత్ భూమిః పవిత్రా భవతి. తద్దృష్ట్యా సర్వే లోకాః పవిత్రా భవంతి. తాదృశపరమయోగిపూజా యస్య లభ్యతే సోఽపి ముక్తో భవతి ॥12॥

## అంతర్లక్ష్యవికల్పాః

అంతర్లక్ష్యజ్వలజ్జ్యోతిః స్వరూపం భవతి. పరమగురూపదేశేన సహస్రారజ్వలజ్జ్యోతిర్వాబుద్ధిగుహానిహితజ్జ్యోతిర్వా షోడశాంతస్థ తురీయ చైతన్యం వా అంతర్లక్ష్యం భవతి. తద్దర్శనం సదాచార్య మూలం ॥ ॥ 13 ॥

## ఆచార్యలక్షణం

ఆచార్యో వేదసంపన్నో విష్ణుభక్తో విమత్సరః ।
యోగజ్ఞో యోగనిష్ఠశ్చ సదా యోగాత్మకః శుచిః ॥ ॥ 14 ॥

గురుభక్తిసమాయుక్తః పురుషజ్ఞో విశేషతః ।
ఏవం లక్షణసంపన్నో గురురిత్యభిధీయతే ॥ ॥ 15 ॥

గుశబ్దస్త్వంధకారః స్యాత్ రుశబ్దస్తన్నిరోధకః ।
అంధకారనిరోధిత్వాత్ గురురిత్యభిధీయతే ॥ ॥ 16 ॥

గురురేవ పరం బ్రహ్మ గురురేవ పరా గతిః ।
గురురేవ పరా విద్యా గురురేవ పరాయణం ॥ ॥ 17 ॥

గురురేవ పరా కాష్ఠా గురురేవ పరం ధనం ।
యస్మాత్తదుపదేష్టాఽసౌ తస్మాద్గురుతరో గురురితి ॥ ॥ 18 ॥

## గ్రంథాభ్యాసఫలం

యః సకృదుచ్చారయతి తస్య సంసారమోచనం భవతి।
సర్వజన్మకృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి।
సర్వాన్ కామానవాప్నోతి। సర్వపురుషార్థసిద్ధిర్భవతి।
య ఏవం వేదేత్యుపనిషత్ ॥ ॥ 19 ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి రామ అద్వయతారకోపనిషత్సమాప్తః**